## క్లుప్తంగా

### ఆట పాటలతో చిన్నారుల సందడి



ఆటలాడుతున్న పిల్లలు

టెక్కలి: స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ఆటల పాటలతో సందడి చేస్తున్నారు. ఆదివారం విద్యార్థులకు మ్యూజికల్ చైర్ ఆటలను ఆడించారు.

### విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



అమ్మ ఆవశ్యకతపై చిత్రలేఖనం వేస్తున్న విద్యార్థులు

టెక్కలి: విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను మరింత పెంపొందించుకోవాలని స్థానిక రోటరీనగర్ సత్యసాయి ప్రశాంతి మందిరం బాల వికాస్ నిర్వాహకురాలు బి.అన్నపూర్ణమ్మ, కన్వీనర్ చంటి పేర్కొన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా అమ్మ ఆవశ్యకతపై ఆదివారం స్థానిక మందిరంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆవశ్యకత పై విద్యార్థుల ప్రసంగించారు.

### డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కాశీబుగ్గ: పలాసలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీఏ పొలిటికల్‌సైన్స్, ఎకానిమిక్స్, ఓఎమ్ఎస్‌పీ, బి.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ తదితర గ్రూపుల్లో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 96765 85929, 94906 38480 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

### కుళాయిలు ప్రారంభం



కుళాయిని ప్రారంభిస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: స్థానిక మేజర్ పంచాయతీ ప్రకాష్‌నగర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిలను వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు ఆదివారం ప్రారంభించారు. నీటిని పొదుపుగా వాడాలి నాయకులు అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు దాసరి మోహనరావు, కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, దేవాది రాము, ఇర్రి చిరంజీవి, ఆర్.ప్రశాంత్, గొండు సోమేశ్వరరావు, తాటిపర్తి రామారావు పాల్గొన్నారు.

### జీడి బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న ఓంకారం, ఆనందరావు

కాశీబుగ్గ: కేరళ మాదిరిగా పలాస కేంద్రంగా జీడి బోర్డు ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకుడు బత్తిని ఓంకారం, కౌలు రైతు సంఘం నాయకుడు బమ్మిడి ఆనంద్ కోరారు. పలాసలో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. జీడిరైతులు పంట కోసం అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారన్నారు. పెట్టుబడి డబ్బులు కూడా రాక నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం కలుగచేసుకొని రైతు భరోసా కేంద్రాల ద్వారా జీడి పిక్కలు కొనుగోలుతో పాటు 80 కేజీల బస్తాకు రూ.3000 బోనస్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

### 19 నుంచి క్రికెట్ టోర్నమెంట్

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 19వ తేదీ నుంచి టెన్నిస్ బాల్‌తో క్రికెట్ టోర్నమెంట్‌ను నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నామని టోర్నీ నిర్వాహకులు సుగున్, రాకేష్ ఆదివారం తెలిపారు. కాకర్ల రవి జ్ఞాపకార్థం టోర్నీ నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుంచి టీములను ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతి అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్న జట్లు ఫోన్ 63031 84421, 73969 63469 నంబర్లను సంప్రదించాలన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి



కాశీబుగ్గ: అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు



కాశీబుగ్గ:పూజలందుకున్న ఆంజనేయస్వామి



కవిటి: ప్రగడపుట్టుగలో సామూహిక హనుమత్ వ్రతాల్లో మహిళలు



కవిటి: బల్లిపుట్టుగలో ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు పిరియా రాజారావు తదితరులు

కవిటి: హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఊరూరా ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునుంచే ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. తమలపాకులు, నిమ్మకాయలతో అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సిందూరంతో అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. కవిటి మండలంలోని కొత్తకొజ్జీరియా, జగతి, జల్లుపుట్టుగ జంక్షన్లలోని అంభయాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మండలంలోని వంద గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎల్‌సీగేటు వద్ద ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి అభిషేకాలు, తమలపాకులతో అర్చనలు, తీరువీధి, భజన కార్యక్రమాలు చేపట్టారు. సుమారు వెయ్యమంది భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బుధవామ్ పండా, గణేష్‌పాత్రో, రాజేష్, రమేష్ ఆచారి పూజలను పర్యవేక్షించారు.

కంచిలి: మఠం కంచిలి, బలియాపుట్టుగ కాలనీ, పద్మతుల, దాకరాపల్లి, కర్తలి, సిర్తలి, బురదపాడు తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను స్థానికులు ఘనంగా నిర్వహించారు. బురదపాడులో జరిగిన వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లా) తదితర ప్రముఖులు హాజరయ్యారు. కర్తలి గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి భక్తులతో కలిసి కాషాయి వస్త్రాలు ధరించి పూజలో పాల్గొన్నారు.

మందస: వాయునందనుడు ఆంజనేయుని జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మందస, హరిపురంతో పాటు ఉద్దానం, గిరిజన, మైదాన, పల్లపు ప్రాంతాల్లో ఆయా గ్రామాల్లోని హనుమంతుని విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

సోంపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆంజనేయస్వామి వేడుకలు ఘనంగా జరిగాయి. సోంపేట కోదండ రామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోంపేట, జింకిభద్ర, బెంకిలి, పలాసపురం, బారువ, మామిడిపల్లి, రుషికుద్ద తదితర గ్రామాల్లో భజనలు జరిగాయి. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పట్టణంలోని కోదండరామస్వామి దేవాలయం, శ్రీరామమందిరంతో పాటు వివిధ కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. పంచామృతాలతో అభిషేకాలు, కుంకుమ పూజలు, తమలపాకులతో సహస్రనామార్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వీధుల్లో తిరువీధి చేపట్టారు. రత్తకన్నలోని 35 మంది హనుమాన్ దీక్షధారులు కేశవ గురుస్వామి ఆధ్వర్యంలో దీక్ష విరమించారు.

వజ్రపుకొత్తూరు: పూడిజగన్నాథపురం, అమలపాడు, లింగాలపాడు, ఎస్‌జేపురం, పూండి- గోవిందపురం, మంచినీళ్లపేట గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేపట్టి హనుమాన్ చాలీసా పఠనం చేశారు. హోమం చేపట్టిన భక్తులు అనంతరం హనుమంతుని దర్శించుకున్నారు. ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం తిరువీధి ఉత్సవాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భజనలు జరిగాయి.

ఆకట్టుకున్న వేషధారణ

కాశీబుగ్గ: పలాస పురుషోత్తపురం వీధిలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. కమిటీ ఆధ్వర్యంలో సుమారు మూడు వేల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు బాలికలు ఆంజనేయస్వామి వేషధారణలో ఆకట్టుకున్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భజనా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



సోంపేట: పలాసపురంలో పూజలందుకున్న ఆంజనేయస్వామి



కంచిలి: కర్తలిలో కాషాయి వస్త్రధారణలో పూజలు చేస్తున్న భక్తులు



మందసలో ఆంజనేయునికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు




వజ్రపుకొత్తూరు: పూడిజగన్నాథపురంలో భజన కార్యక్రమం



కాశీబుగ్గ: హనుమాన్ వేషధారణలో చిన్నారులు



ఇచ్ఛాపురం రూరల్: సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు



ఇచ్ఛాపురం: కోదండరామాలయంలో పూజలందుకున్న హనుమాన్



ఇచ్ఛాపురం: రత్తకన్నలో తిరువీధి నిర్వహిస్తున్న హనుమాన్ దీక్షధారులు

## రైతుకు లాభం-భూమికి సారం



ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అధికారులకు అందజేస్తున్న రైతులు

కంచిలి:

ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేయడం ద్వారా రైతులు లాభం చేకూరడంతోపాటు భూమి సారవంతమవుతోందని ప్రకృతి వ్యవసాయ విభాగం రీజనల్ రాష్ట్ర అధికారి ప్రకాశ్ అన్నారు. గోకర్ణపురం గ్రామంలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంపై ఎంతమంది రైతులు ఆసక్తితో ఉన్నారు, గ్రామంలో ఎంత మేరకు నవధాన్యాల సాగు చేస్తున్నారు, పూర్తిగా ప్రకృతి సేద్యంలోకి మారడానికి ఎదుర్కొంటున్న సవాళ్లను రైతులను అడిగి తెలుసుకున్నారు. పీఎండీఎస్ వల్ల చాలా లాభాలు ఉన్నాయని, జీవ వైవిధ్యం పెరుగుతుందని, పంటల వేర్లు భూమిలో వివిధ సూక్ష్మ జీవులకు ఆశ్రయం ఇస్తాయని, తద్వారా ప్రధాన పంటకు కావలసిన అన్ని పోషకాలు లభిస్తాయన్నారు. నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, పశువులకు పచ్చి మేతగా నవధాన్యాల పంటలు ఉపయోగాపడతాయని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు సాగుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యారడి ఆనందరావు, బాబూజీ మాస్టర్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ, డివిజన్ యాంకర్ యశోద, మండల యాంకర్ లోహిదాస్, శివానందం, ఐసిఆర్పీ కామరాజు, చిట్టిబాబు, శిరీష, రేవతి, పాల్గొన్నారు.

## అమ్మవారి ఉత్సవాలు విజయవంతం చేయాలి

- వాల్ పోస్టర్ ఆవిష్కరణలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం:

పాతపట్నం గ్రామ దేవత నీలమణిదుర్గ అమ్మవారి ఉత్సవాలు ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ పనులకు రూ.53 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. బూరగాం నుంచి పర్లాకిమిడి రహదారి మరమ్మతులకు, రోడ్డు డైవర్స్‌న్‌కు పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.13 లక్షలు, జె.జె.ఎం పనుల్లో భాగంగా రక్షిత మంచినీటి సరఫరాకు రూ.12 లక్షలతో లక్ష లీటర్ల వాటర్ ట్యాంక్ (సంప్) నిర్మాణం చేపట్టామన్నారు. ఉత్సవాలకు మౌలిక సదుపాయాల కోసం జిల్లా పరిషత్ నిధులు రూ.2 లక్షలు, ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేకంగా రూ.5 లక్షలను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠ్కర్ మంజూరు చేశారన్నారు. మూడు మెడికల్ క్యాంప్‌లు, 15 బయో టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఉత్సవ హెడ్ కమిటీ సభ్యుడు లింగాల రవికుమార్ మాట్లాడుతూ ఉత్సవాలకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రత్యే శ్రద్ధ తీసుకున్నారన్నారు. విద్యుత్, శానిటేషన్ మెరుగుకు కృషి చేసినందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అమ్మవారి ఉత్సవాల పోస్టర్‌ను ఉత్సవ కమిటీ, అధికారులతో కలిపి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ డీఈఈ ప్రసాద్, జేఈ రమేష్, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్, డీటీ భీమారావు, ఈఓ పీఆర్డీ ప్రసాద్ పండా, ఆర్ఐ బాబీ, ఆలయ ఈఓ వాసుదేవరావు, నీలమణిదుర్గ అమ్మవారి చైర్మన్ నూలు ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరావు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు అర్జునరావు, తాతయ్య, సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, ఉత్సవ కమిటీ సభ్యులు కాళ్ల రాజు, నూలు బుజ్జి, శిర్ల జోగారావు, మల్లికార్జునరావు, ఎస్.ప్రదీప్, ఎస్ మధుబాబు, భజింగరావు, షణ్ముఖరావు, శిర్ల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

- కాశీబుగ్గ సీఐ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

కాశీబుగ్గ: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాశీబుగ్గ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గుగ్గిలాపు శ్రీనివాసరావు హెచ్చరించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల్లో ఆకతాయిలు విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే అతివేగంతో వాహనాలు నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పేకాట వంటి అసాంఘిక ఆటలు అడే వారికి హిస్టరీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. బెదిరింపులకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు అందితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గడిచిన వారం రోజుల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యతతాగిన, అతివేగంతో వాహనం నడుపుతూ పట్టుబడిన 96 మందిని సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరిచామని సీఐ చెప్పారు.

### దరఖాస్తుల ఆహ్వానం

హిరమండలం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పీఈఎస్ పట్నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీలతో పాటు వృత్తివిద్యా కోర్సులకు సంబంధించి ఈఎస్ పట్నాయక్ తెలిపారు. మే 15 నుంచి జూన్ 14 వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. దరఖాస్తులు కళాశాలలో అందుబాటులో ఉంటాయని.. ఫారాలను నింపి ప్రిన్సిపాల్‌కు అందించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### వైభవంగా చెవిటమ్మ తల్లి పండగలు

సారవకోట: మండలంలోని ధర్మలక్ష్మీపురంలో ఈ నెల 7 నుంచి అమ్మవారి పండగలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. 16వ తేదీ వరకు జరగనున్న ఈ పండగల్లో భాగంగా ఆదివారం చెవిటమ్మ తల్లి ఆలయానికి భక్తులు ఘటాలతో బయల్దేరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం భారీ ఎత్తున ఘటాలతో గ్రామస్తులంతా బయల్దేరి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అదే రోజు ఉత్సవాలుపూర్తిచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### ఏపీజీవీబీ అధికారుల అలసత్వంతో రైతుల అవస్థలు



మంత్రికి సమస్యను వివరిస్తున్న శాంతారావు

వజ్రపుకొత్తూరు: మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అధికారుల అలసత్వం కారణంగా డ్వాక్రా మహిళలు, రైతులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు అన్నారు. ఈ మేరకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును పలాసలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి దీనిపై ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వైఎస్సార్ ఆసరా, రైతు పంట రుణాలకు వడ్డీ మాఫీ, పంటల బీమా అందిస్తున్నప్పటికీ ఇక్కడ బ్యాంక్ అధికారులు రైతులను, డ్వాక్రా మహిళల అకౌంట్లలో నిధులు జమ చేయడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్వయం శక్తి సంఘా మహిళలకు ఇప్పటివరకు ఆసరా పథకం నిధులు జమ కాలేదన్నారు. దీనిపై బ్యాంకు ఉన్నతాధికారులతో మంత్రి శాంతారావు తెలిపారు.

### పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని ప్రచారం



గోడపత్రిలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మందస: హరిపురంలో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను 2023-24 విద్యా సంవత్సరంలో ఏర్పాటు చేయనున్నారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక కృషితో ఈ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఎంపీసీ, బైపీసీ గ్రూపులతో పాటు ఏడుగురు లెక్చరర్లను కూడా నియమిస్తోంది. కళాశాలలో విద్యార్థులు చేరాలంటూ మైక్‌ద్వారా సిబ్బంది ప్రచారం చేస్తున్నారు. ఆటోలతో గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను వివరిస్తున్నారు. కళాశాల ఆవరణలో ఆదివారం గోడపత్రిలకు విడుదల చేశారు. సబ్జెక్టుల వారీగా అవసరమైన అధ్యాపకులను నియమించడం జరుగుతోందని మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు చెప్పారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు నగిరి తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు సవర రామారావు, జి.లోహితాస్యుడు, టి.తారకేశ్వరరావు, పి.లోకనాథం, కె.సాంబమూర్తి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్దానంలోని రట్టి, గంగువాడ, నారాయణపురం, భేతాళపురం, లక్ష్మీపురం, చిన్నబహడపల్లి, పెద్దబహడపల్లి, కేసుపురం, బి.జగన్నాథపురం, హరిపురం, అంబుగాం, లోహరిబంద, గొల్లల పాలేం, కొత్తూరు తదితర గ్రామాల్లో ఆటోలతో ప్రచారం నిర్వహించి.. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి కళాశాలలో చేర్పించమని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం, ఎంపీటీసీ ఆనల అప్పన్న, మార్పు ట్రస్టు చైర్మన్ మట్ట ఖగేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వారణాసి కళ పాల్గొన్నారు.